# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## మూడు గంటల కరెంట్ సరిపోదు

మల్హర్ : సాగుకు 24 గంటల నాణ్యమైన కరెంట్‌ను కేసీఆర్ ఉచితంగా ఇస్తున్నడు. ఇప్పుడు భూములన్నీ పచ్చబడ్డయ్. రైతులకు 3 గంటల కరెంట్ దేనికీ సరిపోదు. ఏ అవగాహనతో కాంగ్రెస్ ఆ మాట అంటున్నదో అర్థంకావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తోటి రైతు నిబ్బరంగా పొలాలకు నీరు పారించుకుంటున్నడు. కాంగ్రెస్ వస్తే మళ్లా కరెంట్ కష్టాలు.. కరెంటు షాక్‌లు తప్పేలా లేవు. ఏ రైతుకు కూడా 10 హెచ్‌పీ మోటరు అవసరం లేదు. ఈ ప్రాంతంలో ప్రతి రైతు 3 నుంచి 5 హెచ్‌పీ మోటర్ల వరకే వాడుతున్నరు. కాంగ్రెస్ 10 హె చ్‌పీ మోటర్లను తెరపైకి తేవడం వారి అవివేకానికి నిదర్శనం. కాంగ్రెస్ ధోకాబాజ్ మాటలు రైతులను నమ్మే స్థితిలో లేరు.

– అర్షనపల్లి లింగారావు, రైతు, వల్లెకుంట, మల్హర్



## కాంగ్రెస్‌కు రైతుల గోస తగుల్తది..

రేగొండ : రైతుల గోస తగిలి కాంగ్రెస్ భూస్థాపితం అయితది. ఎన్నడూ రైతు సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ నాయకులకు ఓట్లడిగే హక్కులేదు. కేసీఆర్ సార్ రైతు బాధలు చూడలేక 24 గంటల కరెంట్‌తో పాటు రైతు బంధు, బీమా ఇస్తుంటే చూసి ఓర్వలేక పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నరు. రైతులకు 3 గంటల కరెంట్ చాలు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నరు. మాకు మోటర్లు రేవంత్‌రెడ్డి అయ్య కొనిస్తడా ? వాళ్ల పాలనలో అప్పుల పాలై పురుగుల మందు తాగి సచ్చిపోయింన్రు. రైతులం తెల్లగా బతుకుతుంటే కండ్లు మండుతున్నయ్. పొరపాటున వాళ్లు వస్తే రైతులు అరిగోస పడాల్సి వత్తది. మాకు ఇక చీకటి రాత్రులే. కరెంట్ ఉండదు. పంటలు పండవు. ఆత్మహత్యలే శరణ్యమైతయ్. కేసీఆర్ సార్‌కు మా బాధలు, కష్టాలు తెలుసు కాబట్టే మేలు చేస్తున్నాడు. అలాంటి నాయకుడిని మళ్లా సీఎం చేయడానికి రైతులంతా ఏకమైతం. రేంవత్‌రెడ్డిని తరిమి కొడతం.

–పత్తి బుచ్చిరెడ్డి, రైతు, రేగొండ

## రైతులను ఆగం చేయడానికే కాంగ్రెస్ కుట్ర

భూపాలపల్లి రూరల్ : కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు అంటుంన్రు. ఆ ముచ్చటే వద్దు. ఒకవేళ అధికారంలోకి వస్తే చేన్ల కాడ పడిగాపులు కాయాల్సిందే. గతంలో రాత్రి పూటనే ఎవుసానికి కరెంట్ ఇచ్చేది. లోవోల్టేజీతో చాలా ఇబ్బందులు పడ్డం. సరిపడినన్ని సబ్‌స్టేషన్లు లేక ఒకేసారి మోటర్లు ఆన్‌చేస్తే లోడ్‌పడి ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయేది. సీఎం కేసీఆర్ 24 గంటలు నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తున్నడు. వీలున్నప్పుడు పొలం కాడికి పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. సాగునీరు, పెట్టుబడికి రైతుబంధు, రైతు బీమా కూడా ఇత్తాండు. ఏటా రెండు పంటలు సంతోషంగా పండిస్తున్నం. రేవంత్‌రెడ్డికి ఎవుసంపై అవగాహన లేనట్టుంది. 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లంటూ ఏవేవో మాట్లాడుతున్నడు. రైతులను ఆగం చేయడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తున్నది. వారి మాటలను మేము నమ్మం.

–బద్ది సంపత్, వేశాలపల్లి, భూపాలపల్లి





## ధరణితో దళారీ వ్యవస్థ లేకుండా పోయింది..

భూపాలపల్లి రూరల్ : సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో రైతులమంతా సంతోషంగా ఉన్నం. ధరణితో దళారీ వ్యవస్థ లేకుండా పోయింది. రైతుల భూములకు రక్షణ ఉంది. భూ రికార్డులు భద్రంగా ఉన్నయ్. ధరణి ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రతి రైతుకు అందినయ్. దీంతో రైతుల ఖాతాల్లో సక్రమంగా రైతుబంధు జమైతాంది. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు భూమాత వస్తే రైతులకు మళ్లా కష్టాలొస్తయి. భూ రికార్డులు తారుమారైతయ్. దళారులొస్తరు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తరు. పనులు వదిలిపెట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వత్తది. కాంగ్రెస్‌ను రైతులు నమ్మే పరిస్థితి లేదు. వారికి అధికారం మీద యావ తప్ప రైతులపై, వ్యవసాయంపై అవగాహన లేదు. రైతులకేం కావాలో అన్ని ఇస్తున్న కేసీఆర్ సార్‌కే మేము అండగా ఉంటం.

–ఇప్పకాయల నారాయణ, గురిజగడ్డ, భూపాలపల్లి

## ధరణి పోతె రైతులకు గోసె..

చిట్యాల : భూముల భద్రత కోసం సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోతె రైతులు ఆగమైతరు. గతంలో వీఆర్‌వోలతో నానా ఇబ్బందులు పడ్డం. భూమి మీద సెంటిమెంట్‌తో కొట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడేది. కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తమంటే మళ్ల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. ధరణి వల్లే ఇప్పుడు పత్రాలు భద్రంగా ఉంటున్నయ్. రైతు బంధు పడ్తాంది. రైతు మరణిస్తే రూ. 5 లక్షల బీమా సౌకర్యం లభిస్తున్నది. ధరణిని తీసేస్తే ఇవన్నీ ఎట్లా అత్తయి. పట్టాదారు, అనుభవదారు, కబ్జాదారులుగా మళ్లీ తీసుకొస్తే ఇప్పుడు పెరిగిన రేట్లు రకారకాలుగా మారుతయ్. పట్టాదారు, అనుభవదారు, కబ్జాదారులుగా మళ్ల విభజిస్తే కాస్తులో ఉన్న రైతులపై పట్టాదారుల పెత్తనం కొనసాగుతుంది. మళ్లా ఎనకటి గోస పడాలె.. అందుకే ధరణి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటనే రైతులకు మంచిగుంటది. మళ్లా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రైతులకు సంక్షేమం, భద్రత కలుగుతది.

– గోపు తిరుపతిరెడ్డి, రైతు, చైన్‌పాక, చిట్యాల



## కరెంట్ రాదు.. దొయ్య పారదు



టేకుమట్ల : కాంగ్రెస్ పాలనలో సమయానికి కరెంట్ రాదు, దొయ్య పారదు. గప్పుడు చూడలేదా కాంగ్రెస్ ఇచ్చిన కరెంట్‌తో అరిగోసపడ్డం. సీఎం కేసీఆర్ పాలనలో కరెంట్ పోదు. నీరు ఒడవదు. ఎప్పుడంటే అప్పుడే పోయి పంటలు పండిస్తున్నం. ఎవుసం తెలువని రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ సాలు అని తల తిక్క మాటలు చెపితే రైతులు బుద్ధి చెప్తరు. రైతులు, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలుస్తున్నడు. కాంగ్రెస్ నాయకులు అధికారమే ధ్యేయంగా అడ్డగోలు అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నరు. వారి ఆటలు ఇక్కడ సాగవు. 30న జరిగే ఎన్నికల్ల కారుకు ఓటు వేసి కాంగ్రెస్‌ని కనుమరుగు చేసుడె.

–బండ నరేందర్ రెడ్డి, రైతు, బండపల్లి, టేకుమట్ల



## భూ రికార్డులు గందరగోళ మే..

మహదేవపూర్ : గతంల పాత రెవెన్యూ విధానంతో గోస పడ్డం. భూరికార్డుల్లో తప్పులను సరిచేసేందుకు ఆఫీస్‌ల చుట్టూ తిరిగేది. ఎంత తిరిగినా పని మాత్రం కాకపోయేది. ఆఫీసర్లకు ఎన్ని సార్లు చెప్పినా ఫలితం ఉండేది కాదు. మధ్యవర్తులు, దళారులదే నడిచేది. వాళ్లు రైతుల నుంచి అందికాడికి దోచుకునేది. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణితోనే మాకు భూరికార్డుల సమస్యలు తీరినయ్. ఆఫీస్‌ల చుట్టూ తిరుగుడు తప్పింది. భూముల అమ్మకం, కొనుగోలు సులభంగ అయితాంది. మధ్యవర్తులు లేకుండ, నయా పైసా ఇయ్యకుండ పని అయితాంది. ధరణితోనే మా భూములకు భద్రత ఏర్పడ్డది. ఆన్‌లైన్‌లో మా భూ వివరాలు నమోదు కావడంతో మాకు రైతు బంధు, రైతు సంక్షేమ పథకాలు అందుతానయ్. ధరణితోనే మేము నిశ్చింతగా ఉన్నం. భూ రికార్డుల సమస్యలు తీర్చి రైతులకు అన్ని విధాలా మేలు చేసే ధరణి తీసేస్తామంటున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం. రైతులు బాగుండాలంటే మళ్లా సీఎం కేసీఆర్ సారే రావాలె.

–చల్లా రాజిరెడ్డి, సూరారం, మహదేవపూర్

## దళారుల దందా సాగుతది



రేగొండ : తెలంగాణ సర్కారు తెచ్చిన ధరణిని రద్దు చేస్తే దళారుల రాజ్యం అత్తది. ధరణితో మా భూములు భద్రంగా ఉన్నయ్. ఏ కొట్లాటలు, పంచాయితీలు లేవు. ఎక్కడి నుంచైనా పహాణీలు తీసుకుంటున్నం. పైసా ఖర్చు లేకుండా క్షణాల్లో పట్టాకు భూమి ఎక్కుతాంది. రైతులకు మంచి సౌలతుంది. కాంగ్రెస్ అధికారంలోకి అచ్చినంక ధరణిని రద్దు చేస్తం. పటేల్, పట్వారీ వ్యవస్థ తీసుకత్తం అంటున్నరు. అదే జరిగితే రైతులకు అవస్థలు తప్పవు. ఏదేమైనా కేసీఆర్ సార్‌ను గెలిపించుకుంటం.

–ఆసాల శ్యాంరావు, రేగొండ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565